# యూరియా కోసం రైతుల ఇబ్బందులు



- - ఆధార్,పట్టా పాస్ బుక్ జిరాక్సులు చిత్తుగా బయటపడేసిన సొసైటీ అధికారులు

**మరిపెడ,ఆగస్టు31(ప్రజాజ్యోతి):** వ్యవసాయంలో అవసరమయ్యే యూరియా కోసం రైతులు కష్టాలు పడుతున్నారు.మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఆదివారం ఉదయం నుంచి యూరియా కోసం రైతులు క్యూ కట్టారు. అయితే యూరియా బస్తాలు తీసుకునేందుకు ఆధార్,పట్టా పాస్ బుక్ జిరాక్స్ తప్పనిసరి అని అధికారులు చెప్పడంతో

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



మహబూబాబాద్
సోమవారం | 1 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 4




# స్థానిక ఎన్నికల సందడి..

● మరిపెడ, ప్రజాజ్యోతి

2 లో..

## సమాయత్తమవుతున్న రాజకీయ వర్గాలు

"జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం మరికొన్ని రోజుల్లో రగులుకోనుంది. ఇప్పటికే గ్రామపంచాయతీ (జీపీ)ల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల కావడంతో పాటు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ముందుగా జరుగుతాయన్న ప్రచారం ఉధృతమైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయంపై అధికార పార్టీ నుంచి ప్రతిపక్షం వరకు అందరిలో ఉత్కంఠ నెలకొంది."

# గుప్త నిధుల కోసం తవ్వకాలు



**డోర్నకల్ ఆగస్టు 31 ప్రజాజ్యోతి:** గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపిన ఘటన మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం బూర్గుంపాడు గ్రామ శివారులో చోటు చేసుకుంది. బూర్గుంపాడు గ్రామ శివారులో మట్టం గుట్ట మీద రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు జెసిబి సహాయంతో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగినట్లు రైతులు తెలిపారు. ఉదయాన్నే వ్యవసాయ పనులకు వెళ్లిన రైతులు, గుప్త నిధులు కోసం

మిగతా 2 లో...

## మారథాన్ విజేతకు
# వాకర్స్ సన్మానం



**తొర్రూరు, ఆగస్ట్ 31 (ప్రజాజ్యోతి):** ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన మారథాన్ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు, తొర్రూర్ కి చెందిన పోలీస్ శాఖ హోంగార్డు ఇస్లావత్ రమేష్ ను తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని యతి రాజారావు పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. రమేష్ ఈనెల 24న హైదరాబాదులో జరిగిన ఎన్ఎండిసి

మిగతా 2 లో...

## మారథాన్ విజేతకు వాకర్స్ సన్మానం

(మొదటి పేజీ తరువాయి...)

హైదరాబాద్ 14వ ఎడిషన్21.1 కిలోమీటర్ల మారథాన్ లో పాల్గొని ప్రతిభ కనబరిచి పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు కత్తి రవీందర్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారిన, మత్తు వ్యసనాలకు పోకుండా రోజు వ్యాయామం చేసి క్రీడలలో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. రమేష్ ను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి రవీందర్, కార్యదర్శి ఏ నాగిరెడ్డి, కోశాధికారి రాములు సభ్యులు బోడ బాలాజీ, సుధాకర్, రాములు, కృపాకర్ రాజు, శీను యాకూబ్ అలీ, వెంకన్న, ఉపేందర్ , సోమేశ్వరరావు,రవి, యాకన్న, భాస్కర్ రెడ్డి, వీరన్న, మంగమ్మ,సోమనర్శయ్య, వెంకట్ , కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## గుప్త నిధుల కోసం తవ్వకాలు.

(మొదటి పేజీ తరువాయి...)

తవ్వకాలను జరిగినట్లు గ్రామ రైతులు తెలిపారు గతంలో కూడా తోడేళ్ళ గూడెం గ్రామ శివారులో సుబ్రహ్మణ్యం స్వామి, గుట్ట మీద తవ్వకాలు జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు.గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపిన గుర్తు తెలియని నిందుతులను అధికారులు గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## యూరియా కోసం రైతుల ఇబ్బందులు

(మొదటి పేజీ తరువాయి...)

అన్నదాతలు వాటిని సమర్పించారు.కానీ వాటిని జాగ్రత్తగా భద్రపరచకుండా కార్యాలయ బయట చిత్తుకాగితాల్లా పడేయడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.200 యూరియా బస్తాలకు వెయ్యి మంది రైతులు హాజరు కావడంతో హడావిడి వాతావరణం నెలకొంది.సరిపడా బస్తాలు లేక సొసైటీ కార్యాలయంలో గందరగోళం తలెత్తింది. ఈ క్రమంలో తమ ఆధార్, పాస్ బుక్ జిరాక్సులు కార్యాలయంలో భద్రపరచకుండా చెల్లాచెదురుగా పడేయడం పట్ల రైతులు మండిపడ్డారు. యూరియా కోసం వచ్చిన రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. రైతులు ఆధార్,పట్టా పాస్ బుక్ వంటి పత్రాలు వ్యక్తిగత సమాచారం కలిగి ఉండటంతో వాటిని ఇలా నిర్లక్ష్యంగా విసిరేయడాన్ని అంగీకరించలేమంటూ అధికారులపై విరుచుకుపడ్డారు.తక్షణమే రైతుల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# స్థానిక ఎన్నికల సందడి..

**మరిపెడ,ఆగస్టు31(ప్రజాజ్యోతి) :** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం మరికొన్ని రోజుల్లో రగులుకోనుంది. ఇప్పటికే గ్రామపంచాయతీ (జీపీ)ల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలకావడంతో పాటు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ముందుగా జరుగుతాయన్న ప్రచారం ఉధృతమైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయంపై అధికార పార్టీ నుంచి ప్రతిపక్షం వరకు అందరిలో ఉత్కంఠ నెలకొంది.

### ఏడాదిగా ప్రత్యేక పాలన

2019లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలతో ఏర్పడిన పాలకవర్గాల గడువు గతేడాది ఫిబ్రవరి 2తో ముగిసింది. అదే ఏడాది మేలో జరిగిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలతో ఏర్పడిన మండలి పాలకవర్గాల గడువు కూడా 2024 జూన్ కు ముగిసింది. అప్పటి నుంచి గ్రామపంచాయతీలు, మండలాలు ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, తగిన నిధుల లేమితో అభివృద్ధి పనులు పక్కా స్థాయిలో ముందుకు సాగకపోవడంతో గ్రామీణ ప్రాంతంలో నిలకడ కనిపించడం లేదు.

### ఎన్నోసార్లు ఎన్నికల హడావిడి

గత కొన్నినెలలుగా గ్రామపంచాయతీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఎప్పటికప్పుడూ జరుగుతాయంటూ హడావుడి జరిగినా, చివరికి వాయిదాల పాలయ్యాయి. ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, నేతలు పార్టీ సమావేశాలు, దిశానిర్దేశక సమావే



శాలు నిర్వహించి సిద్ధమవ్వగా.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్, కులగణన అంశాలతో ప్రభుత్వం తీర్మానాలు తీసుకోవటమే ఎన్నికల ప్రక్రియను ఆలస్యం చేసింది.

### కోర్టు తీర్పుతో చలనం

ఇటీవల హైకోర్టు కీలక తీర్పు ఇవ్వడంతో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది. సెప్టెంబర్ 30వ తేదీలోగా స్థానిక సంస్థల్లో పాలకవర్గాలు ఏర్పడాలని స్పష్టమైన ఆదేశాలు వెలువడాయి. దీంతో జిల్లాలోని 482గ్రామపంచాయతీల్లో 4110 వార్డులు, అదే సంఖ్యలో పోలింగ్ స్టేషన్లు సిద్ధం చేయబడుతున్నాయి. ఇప్పటికే 3,146 బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉండగా, రెండు విడతల్లో పోలింగ్ జరపడానికి సరిపడా సదుపాయాలు కల్పిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కోసం జిల్లాలో 1,572 పోలింగ్ కేంద్రాలను గుర్తించి, సుమారు 3,150 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశారు. ఎన్నికల నిర్వహణకు కావాల్సిన దాదాపు 10,330 మంది సిబ్బందిని ఎంపిక చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది.

### వచ్చే నెలలోనే ఎన్నికల వాతావరణం

స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హైదరాబాద్ లో శనివారం జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకొని ఎన్నికల సంఘానికి లేఖ పంపింది. ఇప్పటికే ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసిన జిల్లా ఎన్నికల అధికారులు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ అనంతరం వచ్చే నెల 2న తుది జాబితా విడుదల చేయనున్నారు.గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా విడుదల కావడం వల్ల మొదటగా పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని భావించినా.. కేబినెట్ సూచన మేరకు తొలుత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఎక్కువగా ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.ఉత్కంఠ పెరుగుతోంది. ఎన్నికల షెడ్యూల్ ను ఎప్పుడు ప్రకటిస్తుందనే విషయంపై ఇప్పుడు అందరిలోనూ తహతహ పెరిగింది. అధికార, ప్రతిపక్ష నాయకులు తమ బలాన్ని అంచనా వేసుకుంటూ, రంగంలోకి దిగేందుకు వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. పోలింగ్ రోజులు దగ్గర పడుతున్న కొద్దీ స్థానిక రాజకీయాల్లో ఉత్కంఠ మరింత పెరిగే అవకాశముంది.

# పాప్ కార్న్...



## తింటే ఆనందం... వింటే ఆశ్చర్యం...

పాప్ కార్న్.. మొక్క జొన్న పేలాలు ఓష్ అంతేగా , అది కూడా ఒక ఆహారమేనా? అని అనుకుంటారు చాలా మంది సినిమా హాల్ ఇంటర్వెల్ లో, ప్రయాణాలలో కాలక్షేపం కోసం పాప్ కార్న్ ను చాలా మంది తింటుంటారు. మొక్కజొన్నలను మంచి పోషకాలు గల నూనెతో, వెన్నతో కూడా తయారు చేసుకోవచ్చు. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి, వేడి వేడివి తింటే ఎంతో రుచిగా ఉంటాయి. కాస్తంత ఉప్పు, కారం కలిపి తయారు చేసుకోవచ్చు. లేదా ఉప్పు, కారం కలపకుండా కూడా తయారు చేసుకోవచ్చు. అవి తింటుంటే ఎందో ఆనందంగా ఉ ంటుంది.



కానీ వాటితో శరీరానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నది వింటే ఆశ్చర్యం వేస్తుంది.వాటిలోని పోషకాలు , ఇతర అంశాలు వింటే ఎంతో ఆశ్చర్యం వేస్తుంది. వేసవిలో జఠరాగ్ని సరిగా పనిచేయదు.ఆకలి కూడా సరిగా ఉండదు. ఈ సమయంలో తేలికగా జీర్ణమయ్యే ఆహారాలను తీసుకోవాలి. అటువంటి వాటిలో పాప్ కార్న్ కు ప్రథమ స్థానం ఇ వ్వచ్చు. మొక్కజొన్నలు ఆరువేల సంవత్సరాల క్రితం నుంచి వాడుకలో ఉన్నాయని చరిత్ర చెబుతోంది

పాప్ కార్్నను రెగ్యులర్ గా తీసుకోవచ్చు. ఇది బ్లడ్ లో సుగర్ ను నియంత్రిస్తుంది. కొలెస్టరాల్ స్థాయిలను తగ్గిస్తుంది. జీర్ణ శక్తిని పెంచుతుంది.

ఎముకలకు సంబందించిన వ్యాధులకు పనిచేస్తుంది, అస్టియో పోరోసిస్ ను నియంత్రిస్తుంది. బరువును తగ్గించడానికి ఉపకరిస్తుంది. పాప్ కార్న్ ఇప్పుడు మార్కెట్లో అనేక ఫ్లేవర్లలో దొరుకుతోంది. మైక్రో ఓవెన్ తో వీటిని తయారు చేసుకోవచ్చు . వీటిని సులభంగా తయారు చేసుకోవచ్చు.

పిల్లలకు,పెద్దలకు కూడా ఇంది ఎంతో మంచి ఆహారంగా చెప్పచ్చు. వెన్నతో, ఆలివ్ అయిల్ తో, వెజిటబుల్ అయిల్ తో తయారు చేసుకోవచ్చు.

నీరు 3.32 , శక్తి 387, ప్రొటీన్లు 12.94, కార్బోహైడ్రేట్ లు 77.78, ఫైబర్ 14.5, సుగర్స్ 0.87, కాల్షియం 7 , ఐరన్ 3.19, మెగ్నీషియం 144, ఫాస్పరస్ 358, పొటాషియం 329, సోడియం 8 గ్రాముల చొప్పున ఉంటాయి.

పాప్ కార్న్ లో ఫైబర్, పోలీ ఫెనాలిక్ మిశ్రమాలు, యాంటీ యాక్సిడంట్లు, విటమిన్ బి కాంప్లెక్స్, మాంగనీస్ ,మెగ్నిషియమ్ మిశ్రమాలు ఉంటాయి. దాదాపుగా మినరల్స్, బి కాంప్లెక్సు వి టమిన్లు ఉండడం వల్ల విటమిన్ ఇ ఇతదితరులు ఉండడం వల్ల జీర్ణ క్రియ ను మెరుగు పరుస్తుంది కార్డియాక్ సిస్టమ్ పై ఒత్తిడిని తగ్గిస్తుంది. గుండె పోట్లు, స్ట్రోక్స్ లను కూడా నియంత్రిస్తుంది. రక్త నాళాలనుంచి రక్తంను పంపు చేసుకునేందుకు గుండె కష్టపడకుండా పాప్ కార్న్ సహకరిస్తుంది.

ఫైబర్ ఎక్కువగా ఉండడం వల్ల బ్లడ్ షుగర్ ను కంట్రోల్ చేస్తుంది. మధుమేహవ్యాధిగ్రస్తులకు పాప్ కార్న్ మేలు చేస్తుంది, ఒక సాధారణ కప్పు పాప్ కార్న్ లో 30 కేలరీలు ఉంటాయి. ఇంతే మోతాదులో ఉండ□ె గ్రీజీ పొటాటో చిప్ కంటె ఐదు రెట్లు తక్కువగా కేలరీలు పాప్ కార్న్ లో మిళితమై ఉంటాయి.

అయితే ప్రీ ప్యాకేజ్డ్ పాప్ కార్న్ ను తినకూడదు. ప్యాకేజింగ్ మెటీరియల్ పాప్ కార్న్ లో ఉండే గుణాలను తగ్గించి వేస్తుంది. అయితే పాప్ కార్న్ లో నూనెలు, నెయ్యి, కారం , ఉప్పు వంటివి ఉండడం వల్ల వాటిని ఎక్కువగా తీసుకోకుండా మితాహారంగా తీసుకుంటే మంచిదని చెప్పచ్చు.

# వడ్లమూడి సోదరుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం





**గార్ల,ఆగస్టు 31( ప్రజా జ్యోతి )** ప్రియాదర్శిని యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 26వ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గార్ల మండల కేంద్రం లోని స్థానిక జీవంచిపల్లి లో మహా గణేషుని మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని వడ్లమూడి సోదరులు విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వడ్లమూడి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ప్రియాదర్శిని యూత్ వ్యవస్థాపకులు ఆప్కారి శాఖ ఏఎస్ఐ వడ్లమూడి నాగేశ్వరరావు, లు ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్నీ పిఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు రావూరి ప్రశాంత్, నంద కుమార స్వామి, మద్దోజు నరేష్, పి రోహిత్,బుడిమ సందీప్, మేకల సందీప్, యువ శంకర్ బత్తుల సాయి, నాయిని వినయ్, మారేడి రోహిత్,మారెడి విశాల్,నేలం సాయి, పెద్దపంగి బాను, ఎడ్ల కిరణ్,మేకల భాను.నాయిని శ్రీకాంత్, వడ్డేపల్లి మహేష్, ప్రియాదర్శిని యూత్ గణేష్ ఉత్సవకమిటి వ్యవస్థాపక సభ్యులు , నేలం శ్రీనివాస్, గోరంట్ల నరసింహారావు, కాగితాల నరేందర్, కాగితాల మహేందర్, కాగితాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మహిళ మోర్చ నాయకుల ముందస్తుగా అరెస్టు!



**గార్ల,ఆగస్టు 31 (ప్రజా జ్యోతి ):** బిహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ తలపెట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర లో కాంగ్రెస్ కార్యర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ దేశ ప్రధాని ప్రధాని నరేంద్ర మోదీని, మరియు ఆయన తల్లిని దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర మహిళ మోర్చ అధ్వర్యంలో హైదరాబాద్ లో తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్ళుతున్న మహబుబాబాద్ జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి ని మరియు గార్ల మండల బిజెపి మహిళ మోర్చ అధ్యక్షురాలు అజ్మీర సుమలత మరియు బిజెపి నాయకులను జంపాల శ్రీను,పూనెం రాంబాబు లను ఈ రోజు ఉదయం నాలుగు గంటలకే హౌజ్ అరెస్టు చేసి గార్ల పోలీసు స్టేషన్ కు తరలించడం జరిగింది.ముందస్తు అరెస్టుపై జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు శ్రీమతి గుండెబోయిన నాగమణి తీవ్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన మండిపడ్డారు.బిహార్‌లో రాహుల్ గాంధీ సభలో కాంగ్రెస్ కార్యకర్తలు అరుస్తూ మోదీని,ఆయన తల్లిని దూషించడం రాహుల్ గాంధీ రాజకీయాలు మరింత దిగజారిపోయాయని, బిహర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ నేతలు ఇలా మోడి తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు.రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బిహార్, పశ్చిమ బెంగాల్,అస్సాం రాష్ట్రాలలో అక్రమంగా చోరబడిన బంగ్లాదేశీయుల ఓట్లను తోలగిస్తే కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఇబ్బందో రాహుల్ గాంధీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## బైక్ ప్రమాదంలో మహిళకు గాయాలు



**మ రిపెడ , ఆ గ స్టు3 1 ( ప్రజా జ్యోతి ):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్‌పురం గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం ఓ బైక్ ప్రమాదం చోటుచేసుకుంది.తానంచర్ల గ్రామానికి చెందిన తేజావత్ సైదమ్మ తన కుమారుడితో కలిసి మరిపెడ వైపు వెళ్తున్న సమయం లో బైక్ అదుపుతప్పి కిందపడింది.ఈ ఘటనలో సైదమ్మకు గాయాలు కాగా,కుడిచేతికి ఫ్రాక్చర్ అయినట్లు సమాచారం.గాయపడిన ఆమెను స్థానికులు స్పందించి 108 అంబులెన్స్ ద్వారా ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రస్తుతం చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



**మరిపెడ,ఆగస్టు 31(ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడమండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా ఆదివారం బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీమరిపెడమండలఅధ్యక్షుడు కట్టోజు గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకుడు గాదె రాంబాబు మాట్లాడుతూ...బీహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ,భారత ప్రధాని నరేంద్ర మోడీ తల్లి గురించి అసభ్యంగా వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కుటుంబ సభ్యులపై దుర్భాషలు ఉపయోగించడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు కట్టోజు గంగాధర్,టౌన్ అధ్యక్షురాలు భూక్యామంగమ్మ,భూక్యా కాంతమ్మ,పాల్వాయి భాస్కర్,భూక్యా లింగం, జే. సురేష్,బి.సాయి కుమార్,బి. రమేష్,టీ.సతీష్,ఏ.రమేష్,బీ. నాగరాజు,జే.నాగరాజు,శ్రీనివాస్,ఏ. సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థి గా సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేస్తున్న ఆశీర్వదించండి!

- **మొగిలి వెంకన్న**

**గార్ల, ఆగస్టు 31(ప్రజా జ్యోతి ):** గార్ల మండలం పరిధి లో ఉన్నటువంటి అంబేద్కర్ భవన్ లో గార్ల పట్టణానికి చెందిన మొగిలి వెంకన్న ఆదివారం రోజున ప్రెస్ మీట్ ను నిర్వహించారు.మొదట గా మేజర్ గ్రామ పంచాయతీ లో ఉన్న సమస్యల పైన మాట్లాడిన మొగిలి వెంకన్న ఆ తర్వాత ఈ సారి ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్ ఎన్నికల బరి లో పోటీ చేయబోతున్నట్లు తెలిపారు.అలాగే గార్ల మండలం లో పలు సార్లు వార్డ్ మెంబర్ గా గెలిచిన సందర్భం ఉంది అని అన్నారు.ప్రజల పట్ల పాలన పట్ల నాకు కొన్ని సంవత్సరాల అనుభవం ఉంది అని చెప్పటం జరిగింది .తాను గార్ల నివాసిని అని ఈ సారి గార్ల లోకల్ అభ్యర్థి అయిన తనకి మద్దతు గా నిలిచి సర్పంచ్ గా గెలిపించాలని ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజా సేవలో నాదైన పాలన చేసి చూపుతానని గార్ల లో మొదటగా గార్ల యువత కు క్రీడా ప్రాంగణం కోసం కృషి చేస్తాను,సమస్యల పట్ల పోరాడతానని కావున అందరూ తనకి మద్దతు గా నిలవాలని కోరాడు.



## గొర్రెలఫామ్స్ ఏర్పాటుకు రుణాలు అందజేయాలి

- **జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ .**



**తొర్రూరు, ఆగస్ట్ 31 ( ప్రజా జ్యోతి ):** గొల్ల కురుమ యువతకు గొర్రెల ఫామ్స్ పెట్టుకోవడానికి ప్రభుత్వాలు ప్రత్యేక రుణాలు అందజేసి గొల్ల కురుమ యువతను ఆదుకోవాలని గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం (జి.ఎం.పి.ఎస్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని హరిపిరాల గ్రామంలో జిఎంపిఎస్ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం తోట అశోక్, వల్లపు యుగంధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ, గొల్ల కురుమ యువత ప్రభుత్వ ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని వారిని ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం నిరుద్యోగ గొల్ల కురుమ యువత ను ఆదుకోవడం గొర్రెల ఫాన్స్ పెట్టుకోవడానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు 50 లక్షల రూపాయలతో 50 శాతం సబ్సిడీతో ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలని అన్నారు. అంతేకాకుండా 50 సంవత్సరాలు నిండిన గొర్ల కాపరులకు 5000 రూపాయల పెన్షన్ అందజేయాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్ల కాపరులకు 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం నుండి గొర్రెలు,మేకలకు ఉచిత నట్టాల మందులు పంపినిచెయ్యాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . గొల్ల కురుమలందరూ ఐక్యతగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని గొల్ల కురుమ యువతకు సూచించారు. అంతేకాకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా నిలబడ్డ గొల్ల కురుమలను గెలిపించుకునేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, రాఘవులు, సుంచు బిక్షపతి, ముఖేష్, విష్ణు, శ్రీకాంత్, లోకేష్, కుమార్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల మధ్య చిచ్చు రేపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- **జిల్లాయువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు విజయ్ నాయక్.**



**మరిపెడ,ఆగస్టు 31 (ప్రజాజ్యోతి ):** గిరిజన తెగల మధ్య విభేదాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను సహించేది లేదని మహబూబాబాద్ జిల్లా యువజన కాం గ్రెస్ ఉపాధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్ స్పష్టం చేశారు.రాష్ట్రంలో సామరస్యంగా జీవిస్తున్న గిరిజనుల మధ్య ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ స్వయం బాబు రావు విభజన సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయనఆరోపించారు.1976లో ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో పార్లమెంట్ చట్టం (108/1976)ద్వారా లంబాడి(బంజారా, సుగాలి)లను గిరిజన జాబితాలో చేర్చిన విషయాన్ని గుర్తుచేసిన విజయ్ నాయక్,ఒకే భాష,ఒకే సంస్కృతి,ఒకే సంప్రదాయం ఉన్న తెగలను కలిపేందుకే ఆ నిర్ణయం తీసుకున్నారు.వాస్తవాలపై అవగాహన లేకుండా కొందరు వ్యక్తిగత ప్రయోజనాల కోసం కుట్రలు చేస్తున్నారు.అని అన్నారు.రాజకీయ లాభాల కోసం గిరిజనుల మధ్య చిచ్చు పెట్టే వారు లంబాడీల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,పార్టీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే,లంబాడి-బంజారా గుర్తింపు అంశంపై సుప్రీంకోర్టు పంపిన నోటీసుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన వివరణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై.. భగ్గుమన్న బిజెపి శ్రేణులు

- మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం..



**బయ్యారంఆగస్టు 31. ప్రజా జ్యోతి:**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఐసిసి సభ్యులు రాహుల్ గాంధీ భారత ప్రధాని నరేంద్ర మోడి ఆయన మాతృమూర్తిపై శుక్రవారం బీహార్లో జరిగిన ఒక సభలో చేసిన అనుచిత వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ నాయకులు భగ్గుమన్నారు.ఆదివారం బయ్యారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ బయ్యారం బస్టాండ్ సెంటర్ లో దగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశ పార్లమెంట్ లో ప్రతిపక్ష పార్టీ నేతగా ఉండి,బీహార్ లో దొంగ ఓట్లు అంటూ ఒక దొంగ యాత్ర చేస్తున్నారని శ్రీనివాస్ తీవ్రంగా దుయ్యబట్టారు.బీహార్ యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ ఒక సదస్సులో మాట్లాడుతూ మోది తల్లి హీరాబేన్ గురించి అనుచిత వ్యాఖ్యలు చెయ్యడం మహిళలోకాన్ని మొత్తాన్ని కించపర్చినట్లేనని,ఆ వ్యాఖ్యలు దేశంలోని మాతృమూర్తులందరిని బాధించాయని వెంటనే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తాను చేసిన వ్యాఖ్యలను వెనెక్కి తీసుకుని, దేశంలోని మహిళ జాతికి క్షమాపణలు చెప్పాలని బిజెపి పార్టీ నాయకులు డిమాండ్ చేసారు.భారతదేశంలో మోడి సుపరిపాలనకు దేశ ప్రజల నుండి ప్రపంచ దేశాల నుండి వస్తున్న ఆదారణను చూసి,కాంగ్రెస్ పార్టీ నేతలు,ఆ పార్టీ అధిష్టానం జీర్ణించుకోలేకపోతున్నారని తుమ్మల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేసారు. మోడి ప్రభుత్వంపై ఏ ఒక్క చిన్న తప్పునైన మోడీ పాలనలో వేలెత్తి చూపలేని ఆయోమయ పరిస్థితుల్లో జన్మనిచ్చిన తల్లులపై బహిరంగ సభల్లో మాట్లాడడం వారి స్థాయికి తగ్గ పనికాదని అన్నారు. రాజకీయంలో ఇలాంటి వ్యాఖ్యలు సరైనవి కావన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆకుల వెంకటేశ్వర్లు,కురియాల చంద్రయ్య, లక్ష్మిపతి,దాసరి క్రాంతి,నాద్దునూరి మంగమ్మ, బీజ్జా కనకయ్య,వన్నం రామారావు,మేడే ఉపేంద్ర,పృథ్వి భరత్,మహేష్,విగ్నేష్,అడపు జై, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలనీ తీవ్రంగా ఖండిస్తున్నాం

- బిజెపి మండల అధ్యక్షులు బానోత్ గణేష్ నాయక్.

**డోర్నకల్,ఆగస్టు 31 ప్రజా జ్యోతి :**– ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాతృమూర్తి పైన రాహుల్ గాంధీ చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలనీ బిజెపి పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని,తల్లి ఎవరికైనా తల్లి అని మండల అధ్యక్షులు బానోత్ గణేష్ నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ముత్యాలమ్మ గుడి సెంటర్లో రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఒక తల్లిని తిడితే ఊరుకునే ప్రసక్తే లేదు అని,బీహార్ రాష్ట్రంలో జరగబోయే ఎలక్షన్లలో బిహార్ ఓటర్ల జాబితాపై కాంగ్రెస్ వాళ్ళు ఓటరు జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్నారు,మరి రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ ఓట్ల ద్వారా గెలవలేదా అని బీజేపీ ఆరోపించింది.దీనిపై కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి మోడీ అమ్మని విమర్శిస్తూ నోటికి వచ్చిన విధంగా దూషించడం జరిగిందని,దీనిపై బీజేపీ నాయకుల స్పందించి కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గూగులోత్దేవ్ సింగ్ నాయక్,మైనార్టీ మోర్చా జిల్లా నాయకులు షేక్ రహమాన్,జిల్లా కౌన్సిల్ మెంబర్ వ్యాస్ లక్ష్మీనారాయణ లకన్,మాజీ అధ్యక్షులు బాసాని నాగేష్,నాయకులు హట్య నాయక్ , భూక్య హనుమంతు నాయక్, బానోత్ రవి నాయక్,అప్పారావు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కనీసవేతనాల జీవో అమలు చేయకపోవడం సిగ్గుచేటు



**తొర్రూరు, ఆగస్ట్ 31 ( ప్రజా జ్యోతి ) :** గత 18 నెలలుగా తెలంగాణ ప్రభుత్వాన్ని నడుపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో సుమారు 60 లక్షల మంది కార్మిక వర్గానికి కనీస వేతనాల జీవోను అమలు చేయకపోవడం సిగ్గుచేటని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె సూర్యం అన్నారు.మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం తొర్రూరులో జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యం విలేకరులతో మాట్లాడుతూ గతంలో కేసీఆర్ ప్రభుత్వం బీరువాలో పెట్టిన కనీస వేతనాల జీవోలను అమలు చేస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నేడు విస్మరించటం లక్షలాదిమంది కార్మిక వర్గానికి వారి కుటుంబాలకి తీరని అన్యాయం చేయడమే అవుతుందన్నారు. ప్రజా పరిపాలన అంటూ అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక పని స్థలాలలోకనీస వసతులు కల్పించని కారణంగా వందల మంది అకాల మరణాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబాలను ఆదుకోవడంలో కనీస శ్రద్ధ కూడా చూపటం లేదన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని కనీస వేతనం అందేటట్టు బాధ్యత నాది అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన మాటలు నీటి మీద రాతలుగా మారినాయన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు మూడు నాలుగు నెలలుగా వారికి అందక వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఉన్న లక్షలాదిమంది కార్మిక వర్గానికి ప్రావిడెంట్ ఫండ్(పిఎఫ్) సౌకర్యం ప్రభుత్వం విఫలమైందని ఇది రాజ్యాంగ ఉల్లంగనేనని అన్నారు. సంఘటిత,అసంఘటిత రంగాల కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేస్తానని ఇచ్చిన హామీని మోడీ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. నూతన లేబర్ కోడ్స్ వల్ల ప్రమాదంలో పడుతున్న కార్మిక హక్కులను కాపాడటం కోసం ఐక్య సమరశీల పోరాటాలను దేశ కార్మిక వర్గం ఆలోచిస్తుందని అన్నారు.సామ్రాజ్యవాద బహుళ జాతి కంపెనీల లాభాల కోసం కార్మిక చట్టాలనురద్దు చేసిన మోడీ దేశంలోని కోట్లాదిమంది కార్మికుల జీవితాలలో పెద్ద ఎత్తున కల్లోలం సృష్టించిందని అన్నారు. కార్మికుల శ్రమ శక్తిని దోచుకుంటూ మతాల మధ్య కులాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం అప్రజాస్వామికం కార్మిక వర్గ పోరాటాలను తీవ్రతరం చేయడానికి తన శక్తివంచన లేకుండా దేశవ్యాప్తంగా కృషిని తీవ్రతను చేస్తుందని ఆయన తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి,కార్యదర్శి బిల్లాకంటి సూర్యం, ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య, జిల్లా నాయకులు శ్రీరాం పుల్లయ్య, అరవపల్లి వెంకన్న ,పాడియా బీకు , వేర్పుల మహేందర్ ,పూనం రవికుమార్ తదితరులు హాజరయ్యారు. కార్మిక వర్గం ఎదుర్కొంటున్న తీర్మానాలను ఆమోదించారు.

# ప్రజా ప్రభుత్వంలో పల్లెల్లో సంక్షేమ పథకాలు





**డోర్నకల్,ఆగస్టు 31 ప్రజా జ్యోతి: –** ఇందిరమ్మ పల్లె ప్రగతి యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని గుర్రాలకుంట, ఉయ్యాలవాడ గ్రామా ల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మాలోత్ బావసిగ్ నాయక్, జువాజీ రామారావు యాదవ్ ఆధ్వర్యం లో ఇందిరమ్మ పల్లె ప్రగతి యాత్ర నిర్వహించారు. ముందుగా గ్రామాల్లో ప్రధాన వీధిలో డీజే సప్పట్లో ఆటపాటలతో బంజారా నృత్యాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా, ప్రజల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ నాయకత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, రాబోయే స్థానిక ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను వారి మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని వాళ్ళు అన్నారు. గుర్రాలకుంట గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామాల్లో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ కాలువలు, మరి కొంత మందికి ఇందిర ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కాలా సుమేర్ జైన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాశం శేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండలాల,ముఖ్య నాయకులు తాళ్లూరి హనుమ, దిశా కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ లాలునాయక్, ఆంగోత్ వెంకన్న, మాజీ ఎంపిటిసి బానోత్ శంకర్ నాయక్, శెట్టి వెంకన్న, డిసిసి డైరెక్టర్ లు పెద్ది నరసింహారావు,బోడ నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు పసుపులేటి కళావతి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చౌటం కళావతి,కొత్తపల్లి మేఘనమధు, వివిధ గ్రామాల అధ్యక్షులు వినోద్,ఇస్లావత్ శ్రీను నాయక్, భానోత్ భీమేష్, ఇస్లావత్ రాంబాబు, మాలోత్ బింజి, మాలోతు రవికుమార్, బానోత్ వినోద్, బురో శంకర్,నునవత్ శ్రీను,మాలోత్ రవీందర్, సోమ్లు, బాణోత్ నందు,బ్యానోత్, పంతుల, రావుజి, వంకంతుల రవి, ఎర్రగడ నరేష్, బుడ్డోజు రవి, తాళ్లూరి రమణ, కుటుంబరావు, వక్కంతుల కృష్ణయ్య, పోటు వీరభద్రం, వ క్కంతుల నాగేశ్వరరావు,భానోత్ శ్యామ్, రాఘవులు, తాళ్లూరి వెంకన్న, గాలం గట్ట య్య, చిన్నబోయిన వీరస్వామి కాంగ్రె స్ పార్టీ కార్యకర్తలు అనుబంధ సంఘా ల నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

- ఉద్యమకారుల మండల అధ్యక్షులు అడిదల వీరభద్రం



**బయ్యారం,ఆగస్టు 31. ప్రజా జ్యోతి:** ఆదివారం స్థానిక బాలాజీ పేట గ్రామములో పెద్దఎత్తున ఉధ్యమకారులతో పోస్ట్ కార్డుల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గుండగాని రామనాదం మండల ప్రదానకార్యదర్శి ఆధ్వర్యంలో జరిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సోమారపు వీరస్వామి రాష్ట్ర కార్యదర్శి, బయ్యారం మండల అధ్యక్షులు అడిదల వీరబద్రం,మహబుబాబాద్ జిల్లా బాద్యులు రంగశాయి పేట వాసిసురకంటి పద్మయ్యలు పాల్గొన్నారు.ముఖ్య అతిధిగా వీరస్వామి మాట్లాడుతూ ఈ పోస్టుకార్డు ఉద్యమ ముఖ్య ఉద్దేశం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ నిర్ణయం మెరకు రాహుల్ గాంధీకి ఫోస్టు కార్డు ద్వారా విన్నవించు విన్నపము గతంలో మీరు ఆరు గ్యారెంటీ లల్లో భాగంగా మా ఉద్యమకారులకు2023 కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో బాగంగా మెనోపెస్టోలో పెట్టి ఇచ్చిన హామీలను 250 చ.గజాల ఇంటి స్థలం భూమి మరియు 25000 వేల రూపాయల ఫెంక్షన్ అమలు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.కావున ఆ హామీలను వెంటనే అమలు చేయాలని వీరస్వామి గుర్తుచేశారు.ఇదే కాకుండా రాష్ట్ర కమిటీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరండిమాండ్ ఏమనగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఒక కమిటీ వేసి ఉధ్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులను జారీచేయాలి.అదేవిధంగా జార్ఖండ్ తరహాలో క్షేమ పథకాలల్లో నిదులు ఉధ్యమకారులకు 20/–శాతం బస్సుపాస్ దవాఖానలల్లో ఉచిత ట్రీట్మెంట్ రాయితీలు కల్పించాలనీ ఈ యొక్క ఫోస్టుకార్డులను పంపిణీ చేయడం జరిగిందనీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్టల వీరన్న,గుగులోత్,భీముడువేల్పుల యాలాద్రి, ఎస్కె.జాని,గ్రామ ఉధ్యమకారులు పాల్గొన్నారు.